NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315042

**WANTED**

★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-321463

★Multiple Jobs for Females with Fluency in English, Hindi, Telugu, Proven Computer Skills, Executive Assistant/ Web Designer/ Digital Marketer/ Telecallers. Call RK. 630-007-1947.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**CHANGE OF NAME**

I, **NAYEEM AJMERI** (New Name), previously called **NAYEED AJMERI** (Old Name), and residing at H.No. 6-6-34, Raipura, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506001, Telangana State, India, and solemnly declare.

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**PLOT FOR SALE**

★దీపావళి ఆఫర్: DTCP లేఅవుట్ ఆలేరు. 9 లక్షల విలువ గల ప్లాట్ 6లక్షలకే అంతే కాకుండా మీ 6లక్షలు తిరిగి పొందే అవకాశం. సంప్ర|| సెల్: 7382143246/8309782092
NTK-316678

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# రెండో రోజు మూడు నామినేషన్లు

- జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి స్థానాల నుంచి ఒక్కో నామినేషన్ దాఖలు
- ఇప్పటి వరకు జిల్లాలో ఐదుకు చేరిన నామినేషన్లు
- అందరూ స్వతంత్ర అభ్యర్థులే..

జనగామ, నమస్తే తెలంగాణ/ స్టేషన్‌ఘన్‌పూర్/ పాలకుర్తి రూరల్, నవంబర్ 4 : జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో రెండోరోజు శనివారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజుతో కలిపి ఇప్పటి వరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. జనగామ అసెంబ్లీ స్థానం నుంచి తొలిరోజు నామినేషన్ దాఖలు కాలేదు. రెండోరోజు శనివారం స్వతంత్ర అభ్యర్థిగా చిగురు అంజయ్య నామినేషన్ వేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మారపాక రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన మారపాక రమేశ్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేడ్కరిజం) పార్టీ నుంచి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇక్కడ రెండురోజుల్లో రెండు నామినేషన్లు పడ్డాయి. పాలకుర్తి అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బద్దం సృజనారెడ్డి నామినేషన్ దాఖలు నియోజకవర్గ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లోని గడ్డి అన్నారానికి చెందిన బద్దం సృజానారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వీరు బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి కుమార్తె. ఇక్కడ కూడా రెండురోజుల్లో రెండు నామినేషన్లు దాఖలయ్యాయని అధికారులు తెలిపారు.

**10 వరకు నామినేషన్ల స్వీకరణ**

ఈనెల 10వ తేదీ వరకు (ఆదివారం సెలవు మినహా) అభ్యర్థుల నుంచి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య వివరించారు. ఆదేరోజు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా వెల్లడించి, ఎవరెవరికి ఏ గుర్తులు కేటాయించారన్నది వెల్లడిస్తామన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

- పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించాలి
- కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యయ పరిశీలకుడు గన్నత్ జూ
- జిల్లా ఎన్నికల అధికారి, సీహెచ్ శివలింగయ్యతో కలిసి అధికారులతో సమీక్ష



రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు గన్నత్‌జూ

జనగామ రూరల్, నవంబర్ 4: ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల నిబంధనలు పాటించేలా అధికారులు కృషి చేయాలని, పొలిటికల్ పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి చర్యలు తీసుకోవాలని కేంద్రం ఎన్నికల వ్యయ పరిశీలకుడు గన్నత్ జూ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు ఇద్దరు అధికారులను కేటాయించింది. ఈ నేపథ్యంలో శనివారం జనగామకు గన్నత్ జూ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాలకు తులేశ్వర్ ప్రసాద్ వచ్చారు. వీరిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలైన్ సిస్టం, మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం దుర్గారావు, ఎన్నికల నోడల్ అధికారులు దామోదర్‌రావు, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ ఏవో రవీందర్ పాల్గొన్నారు.



ఎన్యానాయక్ తండా చెక్‌పోస్టు వద్ద ఏసీపీ



పెంబర్తి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్న డీసీపీ సీతారాం

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఏసీపీ

తరిగొప్పుల, నవంబర్ 4 : ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎన్యానాయక్ తండా క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కోడ్ అమల్లో ఉన్నందున్న వాహనాదారులు, ప్రయాణికులు శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసు అధికారులకు సహకరించాలన్నారు. ప్రజలు తమ అవసరాల కోసం నగదును తీసుకెళ్లే సమయంలో రూ.50 వేలు మించితే నగదుకు అధారాలు చూపించాలన్నారు. లేకుంటే డబ్బును సీజ్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ,ఎస్సై దూదిమెట్ల నరేశ్, ఎంపీవో అలాం తదితరు లు పాల్గొన్నారు.

**పెంబర్తి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డీసీపీ**

జనగామ రూరల్ : వరంగల్-హైదరాబాద్ హైవే పెంబర్తి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన స్టేట్ సర్వేలైన్ టీం చెక్‌పోస్ట్‌ను శనివారం జనగామ డీసీపీ సీతారాం తనిఖీ చేశారు. ఈసందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



బెల్లంపానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ పోలీసులు

# గుడుంబా, బెల్టుషాపులపై ఉక్కుపాదం

- నెల రోజుల్లో ఎక్సైజ్ దాడుల్లో 27 మందిపై కేసులు నమోదు
- ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు వెల్లడి



భాస్కర్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 4 : గుడుంబా నియంత్రణతోపాటు బెల్టుషాపులను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని, నెల రోజుల్లో 27 మందిపై కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. శనివారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించొద్దని, వైన్స్ షాపులు సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించొద్దని, గుడుంబా తయారు చేయొద్దన్నారు. గత నెలలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తుంటే తనిఖీ చేసి చట్ట ప్రకారం ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశామన్నారు. గుడుంబా విక్రయిస్తున్న 38 మందిపై కేసులు నమోదు చేసి రూ.53 వేల విలువైన 134 లీటర్ల గుండుంబాను సీజ్ చేశారు. రూ.25 లక్షల 40 వేల విలువైన పటిక, రూ.40 వేల విలువైన బెల్లం, 57 వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు చేశామన్నారు. బెల్టు షాపులు నడిపిస్తున్న 17 మందిపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ.51 వేల విలువైన 46,475 లీటర్ల మద్యం, రూ.15, 500 విలువైన 50 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నామని భాస్కర్‌రావు వివరించారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో గుడ్డి కుక్క స్వైర విహారం

**రెండు రోజుల్లో 16 మందికి తీవ్ర గాయాలు**





తీవ్రంగా గాయపడిన చిన్నారులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 4 : గుడ్డి కుక్క స్వైర విహారం చేసి చిన్నారులతోపాటు బాటసారులను, వృద్ధుడిని గాయపరిచిన ఘటన స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి జంటపట్టణాల్లో వెలుగు చూసింది. రెండు రోజుల్లో 16 మందిని కరవడంతో ఆందోళన నెలకొంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆరుగురిని కరిచింది. శనివారం ఉదయం ఐదేళ్ల బాలుడు ఏదునూరి రేయాన్ తేజ్‌ను తాత యాదగిరి స్కూల్ బస్‌లో పంపేందుకు రోడ్డుపైకి రాగా గుడ్డి కుక్క కరిచింది. రేయాన్ తేజ్ ముక్కుకు, కాలుకు తీవ్రగాయాలవడంతో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. మరో చిన్నారి లక్ష్మి ప్రసన్నతోపాటు మరో ఐదుగురిని కరవడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఆగ్రహించిన గ్రామస్తులు దాడి చేసి కుక్కను చంపారు. దీంతో బాధితులు ఊపిరిపీల్చుకున్నారు. స్థానికంగా కుక్కల బెడదను నివారించాలని సంబంధిత అధికారులను కోరారు.